స్టేట్ బ్యాంక్ వినియోగంపై కళాజాత

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: మండలంలో గల కించుమండ భారతీయ స్టేట్ బ్యాంక్ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ ఆదేశాలతో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవ గహన కళాజాత కార్యక్రమని నిర్వహించారు. ఈసందర్భంగా భారతీయ స్టేట్ బ్యాంక్ పథకాలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ప థకం 436, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి 20, ఎస్బిఐ జనరల్ ఇన్సరేరెన్స్ వెయ్యి రూపాయిలు, పీఎం విశ్వకర్మ, వ స్త్రరుణాలు ముఖ్యంగా సైబర్ నేరాలపై కళాజాత బృందం నాటికలు, జానపద గీతాలపనతో పాటు మ్యాజిక్ షోలు ప్రదర్శించారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని కేసీసీ రెన్యువల్స్ కోసం మనకు తెలియాని వారికి మన బ్యాంకు డీటెయిల్స్ చెప్పుదూడదని సైబర్ మోసానికి గురి అయినట్లయితే వ్యక్తిగత సమాచారం చెప్పదూడదని, సైబర్ మోసానికి గురి అయినట్లయితే 1930 నెంబర్కి ఫోన్ చేసి తెలియపరచాలని బ్యాంక్ మేనేజర్ కె. బ లరాజు వివరించారు. బ్యాంక్ వినియోగం, సైబర్ నేరగాళ్ల చర పడకుండా ఉండేందుకు కించుమండ, పైనంపాడు, వెంగడ, కాంగ పుట్టులో కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాజాతర బృ ందం సభ్యులు, డ్వాక్రా సంఘాల మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-జి.మాడుగుల : ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జి.మాడుగుల మండలం సోలభం పంచాయతీ దబ్బగరువు గ్రామంలో ధర్నా నిరాశన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు పంచాయతీ కార్యదర్శి సిదేరి చిన్నారావు మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సులో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో1/70 చట్టం సవరణ చేయాలని అధికారులను ఆదేశించడం చాలా బాధాకరం 5షెడ్యూల్ ఆదివాసి ప్రాంతంలో 1/70చట్టం ఉండటం వలన గిరిజన భూములకు రక్షణ ఉంది. ఇది కాస్త మారిస్తే ఆదివాసీ ప్రాంతం సర్వనాశనం అయిపోతుంది. ప్రభుత్వం కావాలని అభివృద్ధి పేరుతో ఆదివాసి ప్రాంతాలను మైనింగ్ బాక్సైట్ వంటి ఖనిజ సంపద దోచుకపోవడానికి ప్రయత్నం చేస్తుందని ఆదివాసి గిరిజన సంఘంగా భావిస్తున్నాం. గతంలో 2000 సంవత్సరంలో ఇదే టిడిపి ప్రభుత్వం విజన్ 2024 పేరుతో బాక్సైట్ తీయాలని ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మానంలో సిపిఎం పార్టీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య గారు తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. ఆ తర్వాత ఉవ్వెత్తున ఉద్యమాలు చేయటం వలన వెనక్కి తీసుకోవడం జరిగింది. అదే స్ఫూర్తితో ఇప్పుడు విజన్ 2047 పేరుతో మళ్లీ 1/70 చట్టం మార్పులు చేసి ఆదివాసీ ప్రాంతంలో అడవులు భూములు ఖనిజ సంపద బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ నిర్ణయాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఆదివాసి ప్రాంతంలో 1/70 చట్టం ప్రతిష్టంగా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సిదేరి కళ్యాణం. చిక్కుడు శ్రీను. వంతల భాస్కరరావు. సిదేరి బుజ్జి బాబు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- ఉన్నత లక్ష్యాలను అందిపుచ్చుకోండి
- చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన యువత, నిరుద్యోగులు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని చింతపల్లి ఏ.ఎస్.పి నవజ్యోతి మిశ్రా అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో యువతీ, యువకులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రేరణ పేరిట జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఏఎస్ పి నవ జ్యోతి మిశ్రా, సీ ఆర్ పీ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలకు పోటీ తత్వం పెరిగిపోతున్న తరుణంలో వచ్చిన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించేందుకు కృషి, పట్టుదలతో పాటు లక్ష్యం నిర్దేశించుకోవాలని, ఆ దిశగా ప్రయత్నం చేయాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమన్నారు. మనకు ఏ రంగంలో అయితే అవగాహన ఉండి శ్రద్ధ కనబరుస్తున్నామో, అటువంటి వాటి మీద ఏకాగ్రత వహించాలన్నారు. మనం సాధించిన విజయాల వలన మన కుటుంబంతో పాటు మన గ్రామానికి మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు. జాబ్ మేళా ద్వారా వచ్చిన ఉపాధి అవకాశాలు మరొకరి లక్ష్యాలకు ఆదర్శంగా కనిపించాలని సూచించారు. ఉద్యోగం సాధించాలన్న సంకల్పం మనలో బలంగా ఉన్నప్పుడు ఎంతటి అవరోధాలనైనా ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్న చిన్న కారణాలతో తమ గ్రామాలకే పరిమితం కాకుండా జాబ్ మేళాల ద్వారా అందివచ్చిన ఇటువంటి కార్యక్రమాలను ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకుని తమ జీవిత లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఇన్నోవ్ సోర్స్ కంపెనీ ప్రతినిధులు ఉన్నికృష్ణన్, ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రస్తుతం తమ సంస్థ ద్వారా ఉన్న ఉద్యోగ అవకాశాలను అర్హులైన యువత, నిరుద్యోగులు పొందడానికి అవసరమైన అన్ని సలహాలు, సూచనలు అందిస్తామని, వాటిని యువత ఉపయోగించుకోవాలన్నారు.. దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగం చేయలేమనుకున్న నిరుద్యోగుల కోసం హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రాంతాలలో వారికి ఉన్న అర్హతలను బట్టి 11 వేల నుంచి 15 వేలలోపు వేతనాలు అందించే కంపెనీలలో అవకాశాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సిఐ ఎం వినోద్ బాబు మాట్లాడుతూ వచ్చిన ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన లేకుండా ముందు వాటిలో చేరి అంచెలంచెలుగా ఎదగడానికి, లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. చిన్న ఉద్యోగ%శీ% లో చేరి నేడు ఇస్రో చైర్మన్ గా ఉన్న వారిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు జికె వీధి సిఐ లు పి వి రమణ, పి వరప్రసాద్, చింతపల్లి, అన్నవరం ఎస్సైలు వెంకటేశ్వరరావు, వీరబాబు , చింతపల్లి , జికె వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన సుమారు 5 వందల మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు నియోజకవర్గ పంచాయతీ రాజ్ వింగ్‌గా బి.అప్పారావు

ఐటి విభాగం వింగ్‌గా నిలపు సూరిబాబు నియామకం
మాజీ సీఎం జగనన్నకు, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కొయ్యూరు : పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం పంచాయతీ రాజ్ వింగ్‌గా డౌనూరు ఎంపీటీసీ బిడిజిన అప్పారావు, ఐటీ విభాగం వింగ్‌గా మాజీ సర్పంచ్ నీలపు సూరిబాబును వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా అప్పారావు, సూరిబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన పంచాయతీరాజ్ ఐటీ విభాగం వింగ్ లుగా నియమించడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని వారు అన్నారు. దీంతో వైసిపి పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వము ఏర్పడి ఏడు నెలలు గడిచిన ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని వారు విమర్శించారు. సూపర్ సిక్స్ వంటి హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు. ఈ విషయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వైసిపి పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు ముఖ్యంగా ఇంతటి ప్రతిష్టాత్మకంగా నిలిచే బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు పాడేరు శాసనసభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మానవత్వం చాటుకున్న సీతారామ్

ప్రమాదంలో గాయపడిన యువకులను సొంత కారులో ఆసుపత్రికి తీసుకువెళ్లిన సీతారామ్.

విశాలాంధ్ర-చింతపల్లి : ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన ఇద్దరు యువకులను తన సొంత కారులో ఆసుపత్రికి తరలించి ఉల్లి సీతారామ్ మానవత్వం చాటుకున్నారు. ఆయన అందించిన వివరాల ప్రకారం అల్లూరి జిల్లా జీ మాడుగుల నుంచి పాడేరు వైపు నూతనంగా నిర్మితమవుతున్న జాతీయ రహదారిపై జీ మాడుగుల మీదుగా పాడేరు వైపు ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తున్న ఇరువురు యువకులు ప్రమాదవశాత్తు పడి డ్రైవర్ కి కాలు విరగడంతోపాటు తీవ్రంగా గాయపడటంతో అదే సమయంలో పాడేరులో జనసేన పార్టీ సమావేశానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో చింతపల్లి వైపు వస్తున్న ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్ ఘటనా స్థలంలో ఆగి గాయపడిన వారిని తన సొంత కారులో జి మాడుగుల ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఆ యువకులను పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు.

కాఫీ రైతులకు రూ.50లక్షలు బోనస్ : ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: చింతపల్లి ఎకోపెల్పింగ్ యూనిట్ కి కాఫీ పళ్లు సరఫరా చేసిన రైతులకు రూ.50 లక్షల మేరకు బోనస్ చెల్లిస్తున్నామని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ స్పష్టం చేసారు. గురువారం ఆయన కార్యాలయం లో మాక్స్ సంస్థ ప్రెసిడెంట్, సెక్రటరీ, డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రైతులకు కిలోకు రూ.44 లు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు కేజీకి అదనంగా మరో ఎనిమిది రూపాయలు బోనస్ గా చెల్లిస్తున్నామన్నారు. గత ఏడాది చెల్లించన బోనస్ కుంటే రెట్టింపు బోనస్ ను రైతులకు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 621 మెట్రిక్ టన్నుల పార్చ్మెంటు కాఫీని ఐటిసి సంస్థకు విక్రయించామన్నారు. ప్రతీ రైతుకు బోనసు పారదర్శకంగా చెల్లిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వర రావు, మాక్స్ అధ్యక్షులు, కార్యదర్శి, బోర్డు డెరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కొళాయి ప్రారంభం

విశాలాంధ్ర-జీకే వీధి : రింతాడ పంచాయితీ దుచ్చరపాలెం గరువు వీధి, లో జలజీవన్ మిషన్ ఇంటి ఇంటి కొళాయి స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం కూటమి నాయకులు, జీకే వీధి, జనసేన పార్టీ మండల సోషల్ మీడియా ఐటీ ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు) తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంద్రంగి సత్యనారాయణ సెగ్మెంట్-5 పేసా కార్యదర్శి పాంగి కృష్ణ, గుంట రాజారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హాస్టల్ రికార్డులు డీడీ తనిఖీ

విశాలాంధ్ర-వై.రామవరం : రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి గురువారం మండలం లోని పలు వసతి గృహాలను తనిఖీ చేశారు. పనసలపాలెం, దాలిపాడు, యార్లగడ్డ, బండిగడ్డ, వై.రామవరం ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పలు రికార్డులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌రెడ్డి, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు **మారేడుమిల్లి, రంపచోడవరం,** ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.
7989138129, 7386603589

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-కురుపాం : ప్రతిఒక్క వాహన దారుడు తప్పనిసరిగా రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని పార్వతీ పురం మన్యం అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జి సత్యనారాయణ సూచించారు. గురువారం కురుపాం పోలీసు & ఆర్టిఓ పార్వతీ పురం ఆధ్వర్యంలో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు రహదారి భద్రతా నియమాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ,సీటు బెల్ట్ తప్పనిసరి గా ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని అన్నారు. అనంతరం రోడ్డు సేఫ్టీ డాక్టర్ పి.నారాయణరావుతో కలిసి ఎస్ఐ పి నారాయణరావు, పూతికవలస జంక్షన్ నుంచి గుమ్మ వరకు రహదారిని పరిశీలించారు. రోడ్డు సేఫ్టీ పరిశీలించి ప్రమాదాలకు కారణాలు అన్వేషించారు.

ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికల షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయిందని కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి, 10వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల పరిశీలన 11న జరుగుతుందని, 13లోగా నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి3న జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ మార్చి8తో ముగుస్తుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. నామినేషన్ల చివరి తేదీ వరకు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని వెబ్సైటు ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, 1952 ఓటర్ హెల్ప్లైన్ సేవలు వినియోగించుకోవచ్చన్నారు.

నూతన అదనపు ఎస్పీగా ఎల్.నాగేశ్వరి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లా అదనపుఎస్పిగా (అడ్మిన్)ఎల్ నాగేశ్వరి పదోన్నతిపై గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు జిల్లాఏర్పడిన తర్వాత అదనపుఎస్పీగా (అడ్మిన్)పనిచేసిన డాక్టర్ ఓ.దిలీప్‌కిరణ్‌కు విజయవాడ ఏసిబికు బదిలీ జరిగింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరి నేడు శుక్రవారం పదవి విరమణ చేయనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత గతమూడేళ్లనుండి అదనపు ఎస్పీగా డాక్టర్ దిలీప్ కిరణ్ బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మంచి అధికారిగా అందరిలో ఆయన పేరు తెచ్చుకున్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో సౌమ్యుడుగా డాక్టర్ దిలీప్ కిరణ్ కు పేరుంది. జిల్లా ఆవిర్భవించిన తర్వాత గత మూడేళ్లలో ప్రతిష్టాత్మకంగా శంబరజాతరను ఆయన పర్యవేక్షణ అధికారిగాఉండి సజావుగా నిర్వహించి భేష్ అనిపించుకున్నారు. జిల్లాఎస్పీ నుండి దిగువస్థాయిపోలీస్ సిబ్బంది వరకు డాక్టర్ దిలీప్ కిరణ్ మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఎల్లప్పుడు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉండి పోలీసు సిబ్బందికి ఎటువంటి ఆటంకం లేకుండా పరిపాలనపరమైన పనులను సజావుగా నిర్వహించేవారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని కూడా ఎక్కువసార్లు ఆయన ఆధ్వర్యంలోనే నిర్వహించేవారు. జిల్లా ఎస్పీ ఆదేశాలను, సూచనలను తూ.చ తప్పకుండా పాటించి మంచి పరిపాలన అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి : డీడీ అన్నదొర

విశాలాంధ్ర-సీతంపేట : ఆశ్రమ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఐటిడిఎ డీడీ అన్నదొర అన్నారు. గురువారం ఆయన సీతంపేట మండలంలోని హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వండిన భోజనం రుచికరంగా ఉండాలని అన్నారు. వసతిగృహ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థుల్లో వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించారు. ఆర్వోప్లాంట్ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉమవాణి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సర్వే, హెల్త్ స్క్రీనింగ్స్ తీరును డాక్టర్ జగన్మోహన్ పరిశీలన

విశాలాంధ్ర-కొమరాడ/బెలగాం : క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలపై సకాలంలో స్పందించాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. గురువారం కొమరాడ మండలం చంద్రంపేట గ్రామాన్ని సందర్శించి ఆరోగ్య సర్వేలు చేపడుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రస్తుతం కొనసాగుతున్న లేప్రసీ, ఎన్సీడి, స్కూల్ హెల్త్, అంగన్వాడీ సర్వే, స్క్రీనింగ్ గ్రామంలో ఏ మేరకు పూర్తి చేసారో గృహ సందర్శనలు చేసి పరిశీలించారు. లెప్రసీ అనుమానిత లక్షణాలతో ఎవరినైనా గుర్తించారా అని ఆరా తీశారు. క్యాన్సర్ చికిత్స పొందుతున్న వ్యక్తి ఆరోగ్యాన్ని పరిశీలించారు. మంచానికే పరిమితమైన వ్యక్తి గృహ సందర్శన చేసి ఆరోగ్య పరిశీలన చేశారు. గర్భిణీ, బాలింతల గృహ సందర్శన చేసి ఐరన్, కాల్షియం మాత్రలు క్రమంగా వేస్తున్నారా, టిహెచ్ఆర్ పోషకాహారం సద్వినియోగం చేస్తున్నారా అడిగి తెలుసుకొన్నారు. కిల్కారీ మొబైల్ సేవలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లల టీకా తేదీలను కార్డులో తనిఖీ చేసి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు తెలుసుకున్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం మెరుగు పడేలా పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. సర్వే పారదర్శకంగా ఉండాలనీ, ఆరోగ్య సమస్యలు, వ్యాధులను గుర్తించి సకాలంలో తగు చికిత్స అందేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ జగన్మోహన్ ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడి ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు వేయిస్తున్నారా అని అడిగారు. స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎపెడిమిక్ ఈఓ సత్తిబాబు, సూపర్వైజర్ నిర్మల, వైద్య సిబ్బంది ప్రమీల, నరేంద్ర, రమేష్, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పార్వతీపురం/టౌన్ : దావోస్ పర్యటన ముగించుకొని నియోజకవర్గానికి చేరుకున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పార్వతీపురం పట్టణంతోపాటు పార్వతీపురం బలిజిపేట, సీతానగరం మండలాల నుంచి నాయకులు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తండోపతండాలుగా వచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. సీతానగరం మండలం నియోజవర్గ ప్రారంభం వద్ద శ్రేణులు ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి పూలదండలేసి కుంకుమ దిద్ది జిల్లా కేంద్రానికి తోడుకొని వచ్చారు అడుగడుగునా ప్రతి సెంటర్ వద్ద మహిళలు, కార్యకర్తలు, చిన్నారులు, పెద్దలు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దావోస్ వెళ్లడం పార్వతీపురం ప్రాంత పేరు అక్కడ ప్రస్తావించే అవకాశం రావడం జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అన్నారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ వివిధ కంపెనీలతో మాట్లాడి రండి చూడండి ఇష్టమైతే అనుకూలంగా ఉంటే పెట్టుబడులు పెట్టండి అని కొత్త విధానం చేసిన ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే వివరించారు.ప్రాంతం చూపించి మీకు అనుకూలంగా ఉంటే పరిశ్రమలో ఏర్పాటు చేయండని చెప్పిన విధానానికి ఎంతోమంది పెట్టుబడిదారులు ఆసక్తులై ముందుకు వచ్చారని ఎమ్మెల్యే అన్నారు. అదే తరుణంలో ఎక్కడికెళ్లినా దావోస్‌లో ఏసందర్భంలో మాట్లాడిన పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అని ప్రస్తావించడం ఎంతో గర్వంగా ఉందని ఈ ప్రాంతం పేరును దావోస్‌లో వినిపించేలా వచ్చిన అవకాశం, అందుకు సహకరించిన ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి అవకాశాలు ఎప్పుడోగాని రావని అందులో మారుమూల ప్రాంతానికి చెందిన పార్వతీపురం నియోజకవర్గం తనకు దక్కడం అదృష్టం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం, తను చిత్త శుద్ధితో పనిచేస్తున్నామని మంచి మెరుగైన ఫలితాలు రానున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బాబు గారూ... ఎంతకాలం ఇంకా మోసం!

- సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి
- మెగా డిఎస్సీ నోటిఫికేషన్ సంతకంతోనే సరేనా?
- తల్లికి వందనం ఏమైంది...
- మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి మండిపాటు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగి తన స్వగృహంలో గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి విలేఖరులతో మాట్లాడుతూ ఇంకెంతకాలం రాష్ట్రంలో ప్రజానీకాన్ని మోసం చేస్తారు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేశారని 14 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి మీరు అసెంబ్లీ సాక్షిగా మీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేసులు ఇచ్చిన అప్పుల నివేదికను ఒక్కసారి పరిశీలించండని ఆమె మండిపడ్డారు. గత 40 ఏళ్లుగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గద్దెనెక్కిన తర్వాత దానిని తుంగలో తొక్కిన పరిస్థితి మీదని ఆమె తీయబెట్టారు. జగన్మోహన్ రెడ్డి అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేశారని తాను అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టించి ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని మీరు చెప్పిన హామీ ఏమైంది...? గతంలో రాష్ట్ర పరిస్థితి మీకు తెలియదా....? అని ఆమె మండి పడ్డారు. సూపర్ సిక్స్ తో పాటు మీరు ఇచ్చిన 256 హామీలు అమలు విషయం ఏమి చెప్తారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వెంటనే మెగా డీఎస్సిపై సంతకం చేసి ఆ హామీ అమలు చేశారా అని ఆమె అన్నారు. తరువాత రాష్ట్రంలో అప్పుల పరిస్థితి గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్న హయాంలో ప్రస్తుత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో పూర్తిగా వివరించారు. రాష్ట్ర ప్రజలకు మభ్యపెట్టి ఎంతో చేస్తామని మాట ఇచ్చిన మీరు రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని, సంపద సృష్టించి హామీలు నెరవేరుస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందంటూ ఆమె ఎద్దేవా చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మీరు ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా నెరవేర్చి తీరాల్సిందే... లేదంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడి తీరుతామని ఆమె హెచ్చరించారు. ఇకపోతే వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అసెంబ్లీకి వెళ్లి అక్కడ మీ మంత్రులు, అధికారులు ఇచ్చిన నివేదికలు చూసి మాట్లాడాలని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరికి ఆమె హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపి ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని చెప్పడం సరికాదని ఆమె అన్నారు. బాధ్యతాయుతమైన వ్యక్తిగా ప్రజల ముందు మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని లేదంటే ప్రజల ముందు నవ్వుల పాలు అవడం ఖాయమని ఆమె ఎద్దేవా చేశారు.

మహాత్మునికి ఘన నివాళి

విశాలాంధ్ర-సాలూరు : గాంధీజీ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ ఇంఛార్జ్ గేదెల రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో గాంధీజీ సేవలను కొనియాడారు.ప్రతీ ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షుడు సిగడాపు.బంగారయ్య, పిసిసి సభ్యులు ద్వారపురెడ్డి, వుండరీ కాక్షనాయుడు, పార్టీ కార్యదర్శి దాసరి భాస్కరరావు, ఎర్ర గోవింద, గొర్లె సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పరిధిలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి : పీఓ

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ ద్వారా ఇచ్చే జీవనోపాధి పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఐటీడీఏ పీవో సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జీవనోపాధి పథకాలకు సంబంధించి సంబంధిత అధికారులతో పీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సీసీడీపీ మరియు ఎస్సి ఏ టు టిఎస్ఎస్ పథకాల కింద మంజూరైన జీవనోపాధి పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ఎంపిక చేయాలని, గతంలో ఎటువంటి జీవనోపాధి పథకాలు పొందకుండా ఉండాలని అన్నారు. అదే విధంగా సోమవారం గ్రీవెన్స్ కి వచ్చే లబ్ధిదారులకు చూసుకోవాలని అన్నారు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిపిఎం రమణ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలు అభివృద్ధి, సిసి రోడ్లు పనులు పరిశీలన

విశాలాంధ్ర-వీరఘట్టం : పాలకొండ నియోజకవర్గంశాసనసభ్యులు జయక్రిష్ణ స్వగ్రామం ఎం.రాజపురంలో మహాత్మగాంధీ ఎన్అర్ఇజిఎస్ నిధుల నుండి రూ.50 లక్షలతో మంజూరు అయిన స్మశానవాటికలు అభివృద్ధి, కాంపౌండ్ వాల్ మరియు అప్రోచ్ సి.సి రోడ్లు పనులు ప్రారంభం నిమిత్తం పరిశీలన పరిశీలిస్తున్న పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ ఈ కార్యక్రమం లో తోటపల్లి ప్రాజెక్టు మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, గొర్లే గౌరీనాయుడు, సంకరాపు భాస్కర రావు, వన జగన్నాథం, గుమ్మడి సుధకరరావు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు నీరాజనాలు

విశాలాంధ్ర-సీతానగరం : ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ టీంతో దావోస్ పర్యటనకు వెళ్ళిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అక్కడనుండి జర్మనీ వెళ్లి విదేశీ పర్యటన ముగించుకుని గురువారం నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా సీతానగరం మండల కేంద్రంలో నియోజకవర్గ టిడిపి క్యాడర్ ఘనస్వాగతం పలికారు. హనుమాన్ జంక్షన్ వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో తనకు దావోస్ పర్యటన అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఐటీ శాఖామంత్రి లోకేష్‌కు టీం సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దావోస్ లో తనకు ముఖ్యమంత్రి కీలక బాధ్యతలు అప్పగించారని వాటిని నెరవేర్చినట్లు తెలిపారు. ఒక ఎమ్మెల్యేగా దావోస్ పర్యటనలో పాల్గొనడం చరిత్రని, ఇది ఒక అనుభూతిని, జీవితంలో మరువలేని సంఘటనఅని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, పెద్దఎత్తున పరిశ్రమలు కూడా తెప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. సీతానగరం నుండి పార్వతీపురం భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల టీడీపీ నేతలు దామినేని భాను ప్రసాద్, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, జొన్నాడతేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్,సబ్బాన శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, సత్తెన్నా,తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డిభాస్కరరావు, రామక్రిష్ణనాయుడు, రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణరావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంపస్వామినాయుడు, శ్రీరాముల నాయుడు, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, గాజాపు తాతబాబు, గొట్టాపు అప్పారావు, తెంటు రామారావు,, తేలుచంద్రశేఖర్, అన్నంనాయుడు మజ్జి దత్తు,కొల్లి సురేష్, బొన్నాడ సత్యనారాయణ, సబ్బాన జగన్నాథం, మఠ్రాపు శంకరరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి,కళ్యాణ బలరాం, బుడితి గోపాలకృష్ణ, పరశురాము నాయుడు, పూడి శ్రీరాములునాయుడు, పరిసినాయుడు, యాళ్ల రామినాయుడు, కండ్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయిని లక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ, సూరిబాబు,ఎన్ సతీష్, సాయి, జక్కు పకీరునాయుడు, మఠ్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్, మఠ్రాపు యోగేశ్వరరావు, గుప్తాదిత్య పట్నాయక్, పెంకి వేణుగోపాలనాయుడు, పెంకి రామ్మోహననాయుడు, బూరాడ

రవికుమార్, శాంబాన గౌరు నాయుడు,ఎస్ రాంబాబు, గుల్ల బాబ్జి, శెట్టి అప్పల నాయుడు, గుంప సత్యంనాయుడు, పార్వతీపురం టీడీపీ నేతలు గొట్టాపు వెంకటనాయుడు, బోను చంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళిలు, గుంటెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేష్, కోరాడ నారాయణరావు, బడేగౌరునాయుడు, వెంకటరావు, వెంకటరమణ, మురళి, భానుప్రసాద్, వంగపండు త్రినాధనాయుడు, తవిటినాయుడు, శ్రీవాణి, గణేష్, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఇదెలా ఉండగా దావత్ పర్యటన ముగించుకుని విచ్చేసిన ఎమ్మెల్యేను సీతానగరం తహాశీల్దార్ ప్రసన్నకుమార్, ఉపతహసిల్దార్ కలవడం ఉమామహేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాస్ తదితర ఉద్యోగులు అభినందించారు. ఎమ్మెల్యే విచ్చేసిన సందర్భ సీతానగరంలో ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై రాజేష్‌లు శ్రీనివాసరావు లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది దగ్గరుండి బందోబస్తు నిర్వహించారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ముడుపుల పూజలకు పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం : శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ముడుపుల పూజలునిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేకువజాము నుండి రాత్రివరకు ముడుపుల పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు కృష్ణమాచార్యులు, పవన్ కళ్యాణ్ ఆచార్యులు, మనోజ్ వంశీ కృష్ణమాచార్యులు తెలిపారు. బ్యాచుల వారీగా ఈపూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు స్వామివారిని పెద్ద ఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది.ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులుభక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో స్వామివారికి పూజలు చేసి, స్వామివారు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారు. నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ 27సార్లు ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. తొమ్మిది వారాలపాటు ముడుపులు పూజలు చేస్తున్నారు. మాఘమాసం కావడంతో భక్తులు సంఖ్య పెరిగింది. గురువారం జరిగిన ముడుపుల పూజలలో ఆలయధర్మకర్త చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వారంవారం భక్తులు తాకిడి గణనీయంగా పెరుగుతుంది. అన్ని వర్గాలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ముడుపుల పూజలకు ఆదరణ పెరుగుతుంది.

నవధాన్యాల విత్తన బ్యాంకును సిద్ధం చేయాలి

ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ కె ప్రకాష్

విశాలాంధ్ర-పాచిపెంట : ప్రకృతి సేద్యం చేయాలంటే నవధాన్యాలు కలియదున్నిటమే మొదటి మెట్టని దీనివలన భూమిలో భూసారంగా పిలవబడే సేంద్రియ కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల ఆవశ్యకత మరియు వినియోగం తగ్గుతుందని ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ కే ప్రకాష్ అన్నారు. ముందుగా కర్రివలస మరియు అమ్మ వలస గ్రామాలలో అమలవుతున్న ప్రకృతి సేద్య కార్యక్రమాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మరియు కేడర్‌తో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించినప్పుడే ప్రకృతి సేద్య ఫలితాలు ప్రజలకు అందుతాయని దానికోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు అలసత్వం వహించిన వాళ్లను తొలగిస్తామని తెలిపారు. 365 రోజులు నేలను కప్పి ఉంచాలంటే పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతిలో నవధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు. రబీ సీజన్లో నవధాన్యాలను సాగు చేసుకుంటే ఖరీఫ్ సీజన్కు ఆ విత్తనాలు ఉపయోగపడే విధంగా విత్తన బ్యాంకును రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం పీకోనవలస రైతు లీలా ప్రసాద్ తన నాలుగు ఎకరాల కొబ్బరి తోటలో 24 రకాల విత్తనాలతో వేసిన పిఎండిఎస్ నవధాన్య సాగును పరిశీలించారు.

పీఎండిఎస్ నవధాన్య సాగుతో లాభాలు :

1. సేంద్రియ కర్బన శాతం భూమిలో పెరుగుతుందన్నారు.
2. పలు పంటలు వేర్ల వ్యవస్థలు ఉండడం వలన పంటకు కావలసిన అనేక రకాల పోషకాలు అందుతాయిని తెలిపారు.
3. జీవ వైవిధ్యం పెరగడం వలన మిత్ర పురుగుల సంఖ్య అభివృద్ధి చెందుతుందన్నారు.
4. పిఎండిఎస్ నాధాన్య సాగువలన మొండి కలుపుగా భావించే తుంగ గరిక మరియు వయ్యారిభామ వంటి కలుపు అదుపులో ఉంటుందన్నారు.
5. రసాయన ఎరువులు పై రైతులకు ఖర్చు తగ్గుతుందన్నారు.
6. ఆరోగ్యవంతమైన పంటల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.
7. భూమిలో గాలి నీరు సమపాలలో నిలిచి ఉంటుందన్నారు
8. వర్షాధార భూములలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.
9. భూమి భౌతిక మరియు రసాయన స్వభావం మెరుగుపడుతుందని అన్నారు.

కాబట్టి రైతులందరూ ముఖ్యంగా మహిళ సమైఖ్య సంఘ రైతులు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతి రావుతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమ అధ్యయన తరగతులను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల ఓక్ జూబ్లీ వేడుకలలో కీలకపత్రాన్ని ఆమోదించడం జరిగిందని ఈ కీలక పత్రంపై రాష్ట్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమం కూడా పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 పార్వతీపురం మన్యం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.ధనుంజయనాయుడు, పి. కూర్మినాయుడు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. శివున్నాయుడు, రాష్ట్ర కార్యదర్శి పువ్వల. ధనంజయ రావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్న సంకల్పంతో జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో జరుగుతున్నాయని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బొబ్బిలిలో గల శ్రీనిధి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు కీలకపత్రంపై మరియు ఉద్యమాలపై అధ్యయన తరగతులకు రాష్ట్ర స్థాయి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు అగ్ర నాయకత్వం వచ్చి శిక్షణ ఇవ్వటం జరుగు తుందన్నారు. కావున క్రమశిక్షణ గల కార్యకర్తలంతమంది ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసినదిగా కోరారు.

మరియగిరి యాత్రకు పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-వీరఘట్టం : యు.వెంకంపేట గ్రామ సమీపంలో సోమవారం నిర్వహించిన మరియ గిరి యాత్రకు భక్త జనంతో పోటెత్తింది. ప్రధాన ద్వారం నుండి దివ్య బలి పూజ వరకు మేరీమాతను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. శ్రీకాకుళం పితాధిపతులు రాయరాల విజయ కుమార్ భక్తులు ఉద్దేశించి మాట్లాడారు. ఏసుక్రీస్తును నమ్ముకుంటే మీకు శాంతి, సమాధానం, నెమ్మది కలుగుతాదని భక్తులకు వివరించారు. యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పాలకొండ డి.ఎస్.పి. ఎం.రాంబాబు ఆదేశాల మేరకు సీఐ ఎం చంద్రమౌళి పర్యవేక్షణలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. కోరికన రవికుమార్ ఫౌండేషన్ సుధీర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు చల్లని పానీయాలు అందజేశారు. మరియ గిరి యాత్రకు కాశీబుగ్గ, టెక్కలి, సోంపేట, పార్వతిపురం, గరివిడి, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, వీరఘట్టం, తదితర ప్రాంతాల నుండి సుమారు 100 మంది ఫాదర్లు హాజరయ్యారు. వీరఘట్టం మండలం తో పాటు వివిధ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. చక్కన సంగీతంతో క్రైస్తవ భక్తి గీతాలను ఆలపించారు. సబ్ డివిజన్ పరిధిలోనే సుమారు 100 మంది పోలీసులతోపాటు వీరఘట్టం, పాలకొండ, గుమ్మలక్ష్మీపురం, చినమేరంగి ఎస్సైలు పాల్గొన్నారు. భక్తులకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టమైన పటిష్టమైన చర్యలు చేపట్టారు. మరియగిరి పుణ్యక్షేత్ర & పాస్టరల్ డైరెక్టర్ అల్లం విజయ రెడ్డి ఆధ్వర్యంలో మరియ గిరి పుణ్యక్షేత్ర మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును అర్హులందరూ వినియోగించుకోండి

నోరి దత్తాత్రేయ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజువొమ్మంగి మండల కేంద్రం నుండి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నోరి దత్తాత్రేయ (ఎంకాం, ఎల్ ఎల్ బి) స్వతంత్ర అభ్యర్థిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జాబితా ఎలక్షన్ కమిషన్ విడుదలచేసిందని ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఓటు నమోదు చేసుకున్నందుకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా ఈఎలక్షన్ నందు పాల్గొనే అభ్యర్థులందరూ స్వతంత్ర అభ్యర్థులని తెలియజేశారు. మీ ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో వినియోగించుకొని నాకు ఓటువేసి నన్ను గెలిపించ ప్రార్థన అని కోరారు,నన్ను గెలిపిస్తే నిరుద్యోగ సమస్య ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కార దిశగా ప్రతినిత్యం ప్రతిక్షణం అందుబాటులో ఉండి కృషిచేస్తానని మనవి చేసుకున్నారు. కావున మేధవులైనటువంటి గ్రాడ్యుయేట్ మిత్రులందరూ నన్ను గెలిపించ ప్రార్థన "సత్యమేవ జయతే" అని నినాదం చేశారు.

అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించడం జరిగిందని ఈ మేరకు బుధవారం కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసిందని పార్వతీపురం మాజీ శాసనసభ్యులు ఆలజంగి జోగారావు తెలియచేసారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన అనుబంధ విభాగాల అధ్యక్షులు అందరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేసి పార్టీ అధ్యక్షులు వారి ఆదేశాల మేరకు పార్టీ ప్రజా పోరాట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువజన విభాగం అధ్యక్షుడిగా కోరాడ శేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా దాసరి నాగరత్నం, రైతు విభాగం అధ్యక్షులుగా రామతోట వెంకట ప్రసాద్ సారథి (ఆర్ వీ), బీసీ సెల్ అధ్యక్షుడిగా గొర్లి మాధవరావు, ఏస్‌టి సెల్ అధ్యక్షులుగా చీమల గంగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొల సుధాకరరావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ జాలాల్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎన్ సుధీర్ చంద్ర, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా అలజంగి యగ్నేష్, మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా గోళ్ళ వెంకటరావు, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులుగా బంకూరి రవి కుమార్, అర్‌టిఐ విభాగం అధ్యక్షులుగా సతివాడ రాము (శాస్త్రి), వలంటీర్ విభాగం అధ్యక్షుడిగా శిల్లా అనీల్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా బలగ నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా బొగిర్ల వెంకటరాజు, వైఎస్సార్టీయూసీ అధ్యక్షుడిగా తమ్మిరెడ్డి సతీష్, లీగల్ సెల్ అధ్యక్షుడిగా గుర్రాల కృష్ణ, చేనేత వింగ్ అధ్యక్షుడిగా పిచ్చుక శేషు, అంగన్వాడి విభాగం అధ్యక్షులుగా సామంతుల శ్రీవాణి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా యాండ్రాపు వెంకట్ నాయుడు, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా షిల్లా వెంకటరమణ, ఐ.టీ విభాగం అధ్యక్షులుగా ద్వారపురెడ్డి గణేష్, బూత్ కమిటీ విభాగం అధ్యక్షులుగా గంట్యాడ శ్రీరాములు నాయుడు, దివ్యాంగుల్ విభాగం అధ్యక్షులుగా బత్తుల వెంకటేశ్వర్లు, డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా బడే సత్యనారాయణ, ప్రచార విభాగం అధ్యక్షులుగా శేనాపతి తిరుపతిరావు, మేధావి విభాగం అధ్యక్షులుగా నడింపల్లి హరీకృష్ణరాజు లను నియమించడం జరిగిందన్నారు.

మండల అభివృద్ధి పనులపై అధికారులు రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మండలంలోని పలు అభివృద్ధి పనులపై ఎంపీడీవో యాదగిరేశ్వం రావు, తహాసిల్దార్ సత్యనారాయణ, ఎం ఈ ఓ సూరయ్య రెడ్డి రివ్యూ సమావేశం నిర్వహించారు. బుధవారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో నిర్వహించిన ఈ సమావేశంలో హౌసింగ్ ప్రోగ్రెస్ త్వరిత గతిన పూర్తి చేయాలని, పాఠశాల ఎన్రోల్మెంట్ సర్వే, ఫిబ్రవరి నెల పింఛన్ డిస్ట్రిబ్యూషన్ నిమిత్తం సచివాలయసిబ్బంది కి దిశా నిర్దేశకం చేశారు.

వైసీపీ లీగల్ సెల్, ఆర్టీఐ విభాగాల అధ్యక్షులుగా కృష్ణ, రాములు

విశాలాంధ్ర-సీతానగరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్వతిపురం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షునిగా మండలంలోని చినభోగిల గ్రామానికి చెందిన గుర్రాల కృష్ణను, ఆర్‌టిఐ అధ్యక్షునిగా పతివాడ రాము (శాస్త్రి)లను నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసినట్లు మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ప్రకటించారు. వారిని జోగారావు అభినందించారు. వారిద్దరని మండల నాయకులు అభినందించారు.

పాడేరు నియోజకవర్గ సోషల్ మీడియా వింగ్‌గా బండి సుధాకర్

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కొయ్యూరు : అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వింగ్‌గా బండి సుధాకర్‌ను నియమించడంతో వైఎస్ఆర్సిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా బండి సుధాకర్ గురు వారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన సోషల్ మీడియా వింగ్‌గా తనను నియమించడంతో వైసిపి పార్టీని గ్రామ గ్రామాన మరింత బలోపేతం చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వింగ్‌గా మారుమూల గ్రామానికి చెందిన తనను నియమించడంతో జీవితాంతం జగనన్నకు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. తనకిచ్చిన సదవకాశంతో తన వంతుగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ సమావేశపుహాల్లో ఏజెన్సీలోని గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా వ్యవసాయ అనుబంధ శాఖలతో (ప్రైమరీ సెక్టర్) సమావేశం ప్రాజెక్ట్ అధికారి నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ సంవత్సరం తొలకరి నాటికి వ్యవసాయానికి సంబంధించిన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ద్వారా వ్యాధి నిరోధక టీకాలు పశువులకు ఏవిధంగా నిర్వహించింది అదేవిధంగా ఫిబ్రవరి 5వ తేదీ నాటికి 100 శాతం పశువులకు టీకాలు వేసి నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో పశువుల సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది ప్రతిరోజు ఏఏ కార్యక్రమాలు నిర్వహించుచున్నది షెడ్యూల్ ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆయన అన్నారు.ఏజెన్సీలో గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ల బ్యాంకు రుణాలతో మంజూరు చేయుటకు అర్హులైన వారి దగ్గర నుండి దరఖాస్తులు సమర్పించి వారి వివరాలు నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ఏడు మండలాల్లో ఎన్ని చేపల చెరువులో ఉన్నవి గుర్తించి నివేదికలు సమర్పించిన తర్వాత చేప పిల్లలు రైతులకు సరపర చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల ముందస్తు ప్రణాళికలు తయారుచేసి సమర్పించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు డబ్బులు జమ చేసింది లేనిది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని సాగునీటికి సంబంధించిన చెరువులు, పంట కాలువలు పూడికతీతలు తీసే విధంగా అన్ని మండలాల్లోని అధికారులు నివేదికలు తయారు చేసి సమర్పించాలని ఆయన అన్నారు. ఈసంవత్సరంలో ఏడు మండలాల్లోని గ్రామాలలో ఉపాధి పనులకు సంబంధించిన కొత్త పనుల మంజూరుకు నివేదికలు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ సంవత్సరం వీడీవీకె ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేసి వీడి వీకేలు అభివృద్ధి చేసే విధంగా జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు అడ్డతీగల మండలంలోని రంపచోడవరంలోని ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వీడీవీకెల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, అసిస్టెంట్ డైరెక్టర్లు సూర్యనారాయణ, గణేష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి, కే సావిత్రి, పిహెచ్ఓ కే.చిట్టిబాబు, పిఏఓ ఎల్.రాంబాబు, ఎఓ కె.లక్ష్మణ్, అన్ని మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయ శాఖ అధికారులు, పశు సంవర్ధకశాఖ వైద్యాధికారులు, ఉపాధి హామీ పథకం ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గరిమండలో ఆధార్ సేవలు

వైసిపి జిల్లా కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో అత్యంత మారుమూల బూదరాళ్ల పంచాయతీ గరిమండలో ఆధార్ సెంటర్‌ను పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు చొరవతో ఏర్పాటు చేయడం జరిగిందని వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో సూరిబాబు మాట్లాడుతూ మారుమూల బూధ రాళ్ల పంచాయతీలో గల 33 గ్రామాల ప్రజల సౌకర్యార్థం గరిమండ గ్రామంలో ఈ ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో గ్రామాల్లో వివిధఆదార్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలందరూ ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్, సూపర్ ఎంపీటీసీ వంతల నారాయణరావు పాల్గొన్నారు.

పోలీస్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలంలో టెన్త్, ఇంటర్,డిప్లొమా,ఐటీఐ చదివిన యువతి యువకులకు పోలీస్ ఆధ్వర్యంలో టాటా ఎలక్ట్రానిక్స్‌లో ఉద్యోగాల కల్పన జరుగుతుందని రాజవొమ్మంగి ఏఐ నరసింహమూర్తి తెలిపారు, సెలెక్ట్ అయిన అభ్యర్థులకు టాటా ఎలక్ట్రానిక్ వారే శిక్షణ ఇచ్చి పలు సంస్థలలో ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలను రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లో అందజేయాలని తెలిపారు.

పామాయిల్ ప్లాంటేషన్ ద్వారా అధిక ఆదాయం : ఐటీడీఏ పీవో సి యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : పామాయిల్ ప్లాంటేషన్ ద్వారా గిరిజన రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చిన్నబగ్గ గ్రామంలో పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.పామాయిల్ ప్లాంటేషన్ ను గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు పీవో తెలిపారు. చిన్నబగ్గకు చెందిన గిరిజన రైతుకు ఎకరాకి 50 మొక్కలు చొప్పున రెండు ఎకరాల్లో 100 మొక్కలను గురువారం నాటారు. దీనివల్ల ఎక్కువ ఆదాయం గిరిజన రైతులకు లభిస్తుందని పీవో అన్నారు. అనంతరం చిన్నబగ్గలోని మినీ అంగన్వాడి కేంద్రాన్ని పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో అంగన్వాడీలోని చిన్నారులకు అర్థమయ్యేలా చదువు చెప్పాలని అంగన్వాడి వర్కర్‌కు సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పించాలని అన్నారు. అనంతరం మర్రిపాడు పీహెచ్ సీని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్ సిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ బాగుందని అన్నారు. అదేవిధంగా పూతికవలస ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న అదనపు తరగతుల భవన సమస్యను, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం పూతికవలస సబ్ సెంటర్ ను పరిశీలించారు. సబ్ సెంటర్లో రోగులకు ప్రథమ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు సీతంపేటలోని పాత పనుకువలస వద్ద ఎమ్ఎస్ఎమ్ఈ పార్కు ఏర్పాటుకు కేటాయించబడిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ పార్క్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ వో వెంకట గణేష్, హెచ్ వో జయశ్రీ, శాంతి ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావు, తహాశీల్దార్ అప్పలరాజు, ఆర్ఐ, ఏపీఐఐసీ డిప్యూటీ తహసీల్దార్ పి. అప్పలరాజు, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ గోతిలో పడిన ఆవు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీలో ఫైబర్ లైన్ కోసం రోడ్డు పక్కన పది అడుగుల లోతు గోతులు తీశారని ఫైబర్ లైన్ పని పూర్తయిన తర్వాత గోతులు పూడ్చలేదని దాంతో పశువులు గోతుల్లో పడి కాళ్లు విరిగిపోవడం ఒక్కోసారి ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయని గుమ్మరేవుల పంచాయతీ వైస్ సర్పంచ్ జే.వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అధికారులు ఫైబర్ లైన్ వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని అలాగే ఆ గోతులను వెంటనే పూడ్చాలని వెంకట్రావు కోరారు.

ఏనుగుబైలు గ్రామంలో రీసర్వే పైలట్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ ఏనుగుబైలు గ్రామంలో రీసర్వేకు సంబంధించి ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ల్యాండ్ ఆఫ్ రికార్డ్స్ పనులు గురువారం జీకేవీధి మండల రీ సర్వే డిటి దుమంతి సత్యనారాయణ ఆధ్వర్యంలో వీఆర్వో మండల సర్వేయర్లు ప్రారంభించారు. జీకేవీధి మండలంలో గల 135 రెవెన్యూ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే పైలట్ గ్రామంగా జీకే వీధి మండలం దారకొండ పంచాయితీ ఏనుగుబైలు గ్రామం ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి నుండి ఎంపిక చేయబడిందని రీ సర్వే డిటి దుమంతి సత్యనారాయణ స్థానిక విలేకరులకు తెలిపారు. రీ సర్వే కొరకు ముందుగా ఎఫ్‌పిఎల్‌ఓఆర్ చేస్తున్నామని ఇందులో భాగంగా ముటేషన్లు ట్రాన్జేషన్లు నోట్ చేస్తున్నామన్నారు. ఏనుగు బైలు గ్రామంలో మొత్తం 240.72 సెంట్ల పట్టా భూమి 104 మంది పట్టా దారులు 56 సర్వే నెంబర్లు 74.60 సెంట్లు ప్రభుత్వ భూమి 166.12సెంట్లు ప్రైవేట్ భూమి రీ సర్వే చేయవలసి ఉందన్నారు. ఈ సర్వేలో రెండు టీములు పని చేస్తున్నాయని డిటి దుమంతి. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ బి. శ్రీను దారకొండ వీఆర్వో ముర్ల సత్యనారాయణ గ్రామ సర్వేయర్లు ఎం సతీష్ కుమార్, డి.ప్రహ్లాద్, కే.రింకు, వి.సత్యనారాయణ, భూహక్కుదారులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు ఉపయోగించుకోండి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని కితలంగి పంచాయితీ పలు గ్రామాల్లో వైద్యధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నులిపురుగుల నివారణ, డీ వార్మింగ్ తప్పకుండా పశువలకు వేయించాలని ఆమె కోరారు. కితలంగి సర్పంచ్ సుబ్బారావు చేతుల మీదుగా పశువులకు మందులను పంపిణీ చేశారు. నులిపురుగ న్నల నివారణ మందులను ప్రతి రైతు వారివారి మేకలు, గొర్రెలు, పశువ లకు వేయించాలని సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు. ఈనెల 21 నుంచి 31వరకు మండల వ్యాప్తంగా అన్ని పంచాయితీ కేంద్రలలో పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాట్లు వైద్యధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కితలంగి పంచాయితీ వెటర్నరీ అసిస్టెంట్ శెట్టి సుబ్బారావు, సిబ్బంది సంజీవ్, జయరాజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంపై ర్యాలీ

విశాలాంధ్ర-వీరఘట్టం : కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించడమైనది. ఇందులో వైద్యాధికారులు డాక్టర్ పి. ఉమామహేశ్వరి, డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ మరియు వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అధికారులు సందర్శన

విశాలాంధ్ర- బెలగాం : లెప్రసీ నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం పార్వతీపురం మండలం బందలుప్పి, బాగువలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, నర్సిపురం బిసి హాస్టల్‌ను, అలాగే పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని సెంట్రల్ లెప్రసీ టీచింగ్ అండ్ రీసర్చ్ ఇన్ స్టిట్యూట్ అధికారి డాక్టర్ వీరాకుమార్, జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు సందర్శించి లెప్రోసీ గురించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు లెప్రోసీ ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లెప్రోసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎలిసిడిసి) అమలును అంచనా వేశారు. చికిత్స రిజిస్టర్లను సమీక్షించారు. ఎలిసిడిసి సమయంలో అనుమానిత కేసుల గుర్తింపును అంచనా వేశారు. ఐఇసి కార్యకలాపాలు మరియు ఇంటింటికి అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యజ్యోతి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్, పిహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎన్‌ఎంకె తిరుమల ప్రసాద్, డాక్టర్ పి. శ్రీకాంత్, సూపర్వైజర్ జయగౌడ్ పిహెచ్సీ సిబ్బంది ఉన్నారు.

9మంది రేషన్ డీలర్లు నియామకం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి మండలంలో 9 మంది రేషన్ డీలర్లను నియమించినట్లు తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. మండలంలోని గదువోకుర్తి పంచాయతీ చెడిపాలెం రేషన్ డీలర్‌గా మైలబోయిన శివరాం ప్రసాద్, గొబ్బిలిమడుగుకు చలుమూర్తి లోవభవాని, జడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెంకు కోపూరి మల్లేశ్వరి, చికలింత పంచాయతీ కరుదేవ పాలింకు మేలిన వెంకటలక్ష్మి, కొండపల్లి పంచాయతీకే మర్రిపాలెంకు కుంజం బాలకృష్ణ, చెరుకుంపాలెం పంచాయతీకే వెలగలపాలింకు మామిడి లోవరాజు, లబ్బర్తి పంచాయతీ నెల్లిమెట్ల కాలనీకి పొడుగు దుర్గాదేవి, రాజవొమ్మంగి రెండవ డిపోకుసొర్లం సింధు, తంటి కొండ గ్రామానికి మిరియాల భరత్ కుమార్ కు నియామక పత్రాలు అందచేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. వీరందరూ గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేషన్ డిపోలో పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

అరకు వైసీపీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా పూర్ణిమ

విశాలాంధ్ర-హుకుంపేట : అరకు వేలి అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా కుమారి సమిడ వెంకట పూర్ణిమ ఎన్నికయ్యారు. ఈ పదవికి ఎన్నికైన పూర్ణిమను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తన క్యాంపు కార్యాలయంలో అభినంద నలు తెలుపుతూ సాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంద న్నారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాల కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గౌరవిస్తుందనడంలో ఇదే ఉదాహరణ అని తెలిపారు. పార్టీ బలోపేత కోసం నిరంతరం కృషి చేయాలని ఆమెను సూచించారు. ఈ కార్యక్రమంలో ముంచింగి పుట్టు మండల వైసిపి అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసీపీ నాయకులు బాలరాజు, అనిల్, గోవిందు, చంద్రబాబు తదితరులు పాల్గొన్నా రు.

బడిదేవరమ్మ కొండ తవ్వకాలకు ఇచ్చిన అన్నిరకాల అనుమతులు రద్దు చేయాలి

పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం కోరి రెవిన్యూ పరిధిలో బడి దేవరమ్మ కొండ మైనింగ్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల అనుమతులు రద్దు చేయాలని కొండ పరిసర ప్రాంత గిరిజనులు, కొండ పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయం అడవి తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపై గిరిజనులకు పోడు (ఆర్ఓ ఎఫ్ఆర్) పట్టాలు ఇచ్చిన చోట మైనింగ్ తవ్వకాలకు ఎలా అనుమతిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కొండపై మైనింగ్ కు ఇచ్చిన అన్ని రకాల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఐటిడిఏ అధికారులు గిరిజనులకు రక్షణగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. తవ్వకాలకు కనీసం అభిప్రాయ సేకరణ కూడా చేపట్టలేదన్నారు. అక్కడి గిరిజనులు, రైతులు బడిదేవరమ్మ కొండను దేవతగా కొలుస్తారని ప్రజల మనోభావాలు కూడా పరిగణలోకి తీసుకోకుండా అడ్డగోలుగా తవ్వాకాలకు అనుమతులు ఇచ్చి వ్యవసాయం, పర్యావరణం, గిరిజన బ్రతుకులు నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం ధర్నా వద్దకు వచ్చిన ఐటిడిఏ ఎపిఓ మురళీధర్, ఎఓ ప్రసాద్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఎపి రైతు సంఘం నాయకులు మూడడ్ల కృష్ణమూర్తి, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బొత్స నర్సింగరావు, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ నాయకులు పి. శ్రీనునాయుడు, ఉయక ముత్యాలు, ఎం, భాస్కరావు (బాషా), గిరిజన సంక్షేమ సంఘం పాలక రంజిత్ కుమార్, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం (అయ్యర్ల) నాయకులు పి. సంగం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు పోలా రమణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గరుగుబిల్లి సూరయ్య, పాలమెట్ట రాము, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నారాయణపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈ సెగ్గే సూరిబాబుకు సన్మానం

విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి సీతారామరాజు జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ గా జీకే విధి మండలంలో అన్ని నిత్యం సేవలందిస్తున్న సెగ్గే సూరిబాబు నీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఏఈ అవార్డు ఇచ్చిన సందర్భంగా జీకే వీధి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బోయిని కుమారి, మండల సర్పంచులు పోరం అధ్యక్షులు కే రామకృష్ణ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జీకే విధి మండలంలో ప్రతి ఒక్క పేద వాళ్ళకి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ అందిస్తున్నాయి గృహ నిర్మాణ కార్యక్రమం గృహ నిర్మాణ కార్యక్రమంలో అందరికీ గృహాలు మంజూరు చేసి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలని కోరడమైనది. ఈ సందర్భంగా దామనపల్లి సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్క నాయకుడిని సర్పంచును. ఎంపీటీసీని. కూటమి నాయకులను కలిపి కలుపుకొని ప్రతి ఒక్కరి సమన్వాయంతో మన జీకే వీధి మండలంలో ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి గృహాలు మంజూరు చేసి బిల్లులు త్వరగా పెట్టి ఇల్లు కట్టుకోవడానికి ప్రోత్సహించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచులు పెద్దవలస పంచాయతీ కృష్ణవంశీ. లక్కవరపేట పంచాయతీ వీరేంద్ర పడాలి (పండు) జీకే వీధి వైస్ సర్పంచ్ రాంబాబు. మర్రి కామయ్య ఆదిమా జాతి సేవా సంఘ తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు : ఎస్పి

విశాలాంధ్ర-గంగవరం : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రారణ పథకం ద్వారా గిరిజన ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎస్పై బి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ డి.ఎస్.పి జిఎస్ ప్రశాంత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్ గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు టాటా ఎలక్ట్రానిక్స్ లో ఉచిత శిక్షణను ఇచ్చి ఉద్యోగం కల్పించబడుతున్నారు. దీనికి గాను రంపచోడవరం లోని ఆసక్తిగల గిరిజన యువతీ యువకులు మీ యొక్క పూర్తి వివరాలను మీ పరిధి లోని మహిళా పోలీస్ కు గాని లేదా మీ యొక్క పోలీస్ స్టేషన్ కు వెళ్లి నమోదు చేసుకోవలెను. వివరములు నమోదు చేయించుకోవాలన్నారు. అభ్యర్థులకు తేది 01.02.2025 రంపచోడవరం నందు కంపెనీ తరపున ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయన్నారు . ఇంటర్వ్యూలకు హాజరుయైన అభ్యర్థులకు భోజన సదుపాయం కల్పించబడుతుందన్నారు.గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అర్హతలు :

వయస్సు : 18 నుండి 26 సంవత్సరములు

విద్యార్హత : 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ., డిప్లొమా మరియు ఏదైనా డిగ్రీ.

ఉద్యోగ వివరములు : విశాఖపట్నం పరిధిలో వివిధ ప్రైవేట్ కంపెనీల నందు అర్హతను బట్టి ఉద్యోగావకాశాలు మరియు నర్సాపూర్ టౌన్, కోలార్, హెూసూరు బెంగుళూరు నందు నెలకు సుమారు 18,950/- (ఇతర అలెవెన్సుతో కలిపి) జీతం కల్పించబడును. టాటా వారి ఉద్యోగ భద్రత (రెగ్యులర్ ఎంప్లాయిల వలే పి.ఎఫ్, మెడికల్ ఫెసిలిటి మరియు ఇతర అలెవెన్సు కల్పించబడును).

తీసుకుని రావలసిన పత్రాలు : విద్యార్హత సర్టిఫికేట్స్, ఆధార్కార్డు, పాస్పోర్టు సైజ్ ఫోటోలు-3 మరియు బయోటేడా ఫామ్.

ఇంటర్వ్యూ జరుగు ప్రదేశం : రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 01.02.2025వ తేదిన ఉదయం 9:00 గంటల నుండి జరుగును.

ఎన్నికల కోడ్‌తో వాయిదాపడ్డ మండల సమావేశం

అసంతృప్తి వ్యక్తం చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో స్థానిక వై టీ సి కేంద్రంలో గురువారం జరగవలసిన మండల సమావేశం, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫిబ్రవరి 26 తారీకు నాటికి వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. ఎంపీటీసీలు సర్పంచులు, జడ్పిటిసికు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిన్నే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఎటువంటి సమాచారం ఇవ్వకుండా స్థానిక ప్రజాప్రతినిధులకు మండల సమావేశానికి రప్పించి ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమన్నారు. మారుమూల గ్రామాల నుండి ఎన్నో పనులు మానుకొని చార్జీలు క ట్టుకొని అభివృద్ధి సమాచారం తెలుస్తుందని ఉద్దేశంతో వస్తే ఈ విధంగా చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బిడ్డిక. అదినారాయణ, జడ్పిటిసి ఎస్ లక్ష్మి, వైస్ ఎంపీపీ కే సరస్వతి, సర్పంచులు కళావతి, జీలకర్ర సుందరమ్మ, వెంకునాయుడు, సాయి, ఎంపీటీసీ కోటి తదితరులు పాల్గొన్నారు.

తమకు ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేసేంతవరకు దీక్ష కొనసాగిస్తాం

దీక్షలో ఏకలవ్య భూబాధితులు ఆవేదన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి భూములిచ్చిన తమకు ఉద్యగలు ఇచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామని, ఏకలవ్య భూబాధితుల నిరసన దీక్షను కొనసాగిస్తున్నారు. నేటికి దీక్ష చేపట్టి ఎనిమిదో రోజు కావస్తున్న జిల్లా అధికారులు, అధికార పార్టీ నాయకులు స్పందించడం లేదని అధికారులు రాకపోకలు సాగిస్తున్నామా గిరిజనుల గోడు కనబటంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు మాకు స్పష్టత ఇచ్చి ఉద్యోగ ఉపాధి కల్పించి నిర్మాణం పనులు సాగించాలని లేనియెడల దీక్ష కొనాసగిస్తామని భూబాధితులు గొల్లోరి. రాంచందర్, లైకొన్సు స్పష్టం చేశారు. నిరసన దీక్షకు మద్దతుదారులు టి.రాందాస్, రంగశీల సర్పంచ్ తాంగుల. మోహన్, రఘునాద్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

వారపుసంతలో డ్రోన్‌తో పోలీసు నిఘా

విశాలాంధ్ర-కురుపాం : పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు కురుపాం ఎస్ఐ పి.నారాయణరావు గురువారం వారపుసంతలో డ్రోన్ కెమెరాతో నిఘా చేపట్టారు. పటిష్టమైన డ్రోన్ ద్వారా ఏ ఇరుకు సందులో కూడా ఏలాంటి సంఘటనలు జరిగిన ఇట్టే పట్టేసే అవకాశం ఉందని అన్నారు. ప్రతీరోజూ కురుపాం లో డ్రోన్ తో పోలీసు నిఘా ఉంటుందని అన్నారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు పిజిఆర్ ఎస్ నిలుపుదల : కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ శ్యామ్‌ప్రసాద్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. దీంతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. దీనిని ప్రజలు గమనించి వ్యయ ప్రయాసలకు ఓర్చి పిజి ఆర్ ఎస్ కొరకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లో ముమ్మరంగా పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలంలో పశుఆరోగ్య శిబిరాలు ముమ్మరంగా జరుగు తున్నాయి. గత నాలుగు రోజులుగా దారకొండ దుప్పులవాడ పంచాయతీలలో నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు దారకొండ పంచాయతీ పెట్రాయి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనారోగ్యంగా ఉన్న 38 పశువులకు చికిత్స చేసామని 120 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చామని 150 మేకలకు నట్టల నివారణ మందులు పట్టామని అలాగే పశుపుష్టికి సంబంధించి మినరల్ మిక్సర్ ప్యాకెట్లను రైతు లకు అందించామని పశు వైద్య సహాయకురాలు మైలపల్లి అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏడబ్ల్యు పి.కృష్ణారావు, ఎల్.తోమరాజు, జె.అనుష్క, పి.సంధ్యారాణి పాల్గొన్నారు.

హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : ఆం.ప్ర హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ వారి క్యాలెండర్, డైరీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆరోగ్య కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ మేరకు డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలపై వైద్య ఆరోగ్యశాఖ పంపిణీ చేస్తున్న ఐఈసి (పోస్టర్స్, కరపత్రాలు, బ్యానర్లు, ఫ్లిప్ చార్టులు) మరియు కాళాజాతరల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం చేయాలన్నారు. సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య మెరుగుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా. పిఎల్ రఘుకుమార్, డా. ఎం. వినోద్ కుమార్, డెమో వై. యోగీశ్వరరెడ్డి, సూపరింటెండెంట్ కామేశ్వరరావు, సిసి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ వ్యాఖ్యలు సరికావు

విశాలాంధ్ర-పాడేరు : ఇటీవలే ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజనుల హక్కుల చట్టాల కోసం వ్యతిరేకంగా వ్యాఖ్యా నించారని, ఇది తగదని వైయస్సార్ సిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్ కుమార్ అన్నారు. ఈమేరకు ఆంధ్ర విశ్వవిద్యా లయంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద ఆయన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసులకు అవమాన పరిచేల, గిరిజనుల మనోభావలను భంగం కలిగించేల మాట్లాడిన అయ్యన్నపాత్రుడుని తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలన్నారు. ఆయన మాటలను వెనక్కి తీసుకోవాలని గిరిజన ప్రాంతంలో ఆది వాసుల హక్కులు చట్టాలు జోలికొస్తే ఊరుకోబో మని, గిరిజన ప్రాంతంలో ఉన్న ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర - పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. దావోస్ పర్యటన ముగించుకొని నియోజకవర్గానికి చేరుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్రకు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. సీతానగరం నుండి ర్యాలీగా పార్వతీపురం పాతబస్టాండ్ వద్దకు చేరుకున్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్వతీపురం పట్టణంతోపాటు పార్వతీపురం బలిజిపేట, సీతానగరం మండలాల నుంచి నాయకులు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తండోపతండాలుగా వచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం చెప్పి, హారతులు ఇచ్చి పూలదండలేసికుంకుమ దిద్దారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దావోస్ వెళ్లడం పార్వతీపురం ప్రాంతపేరు అక్కడ ప్రస్తావించే అవకాశం రావడం జీవితంలో మర్చిపోలేని అనుభూతిన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ వివిధ కంపెనీలతో మాట్లాడి రండి చూడండి ఇష్టమైతే అనుకూలంగా ఉంటే పెట్టుబడులు పెట్టండని చేసిన ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇచ్చిందని వివరించారు. పార్వతీపురం నియోజకవర్గంగూర్చి దావోస్ లో ప్రస్తావించడం ఎంతో గర్వంగా ఫీలయ్యానని, ఈప్రాంతం పేరును దావోస్ లో వినిపించేలా కోసం ఇచ్చిన ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి అవకాశాలు ఎప్పుడో గాని రావని అందులో మారుమూల ప్రాంతానికి చెందిన పార్వతీపురం నియోజకవర్గం తనకు దక్కడం అదృష్టమన్నారు.అలాగే నియోజకవర్గ అభివృద్ధికి తాను చిత్త శుద్ధితో పనిచేస్తున్నానని, మంచి మెరుగైన ఫలితాలు రానున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

1/70 చట్టం జోలికొస్తే ఖబడ్దార్

అయ్యనపాత్రుడు మాటాలు వెనక్కి తీసుకోవాలి... గిరిజనులకు క్షమపణ చెప్పాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మన్యంలోని 1/70 చట్టం జోలికొస్తే ఖబడ్దార్ అని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి గిరిజన ప్రాంతంలోని సహజ వనరులు దోచుకునే ప్రయత్నం చేస్తుందని, ఆయన చెప్పారు. గిరిజనులతో గురువారం సమీప గోరాపుర్ ఇసుక రీచ్ గెడ్డ వద్ద మోకాలి లోతులో మునిగి నిరసన తెలిపారు. గిరిజనులకు కోట్లు పెట్టుబడులు పెట్టే ఆస్తులు లేకపోవచ్చు కానీ పచ్చదనానికి, పర్యావరణంతో పర్యాటకనికి వన్నెతెచ్చే గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు ఆగడాలు హెచ్చు మీరుతున్నాయని బినామీల పేర్లతో జోరుగా పెద్దపెద్ద లాడ్జీలు, రిసార్ట్స్ శాశ్వత భౌలాంతస్తులు నిర్మాణం చేస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు పట్టీపట్టనట్టుగా వ్యవహరించడంతో గిరిజన ప్రాంతంలో పూర్తిగా గిరిజనుల మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో సహజ వనరులు జోలికొస్తే ఉరుకొమని 1/70 చట్టం జోలికొస్తే టీడీపీ కూటమి ప్రభత్వనికి సరైన గుణపాఠం నేర్పుతామని, అయ్యన్న పాత్రుడు మాటాల వెనకి తీసుకోవాలని. గిరిజనులకు క్షమపణ చేప్పలని. ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

వర్జిన్ మీడియా లిమిటెడ్ ఆధ్వర్యంలో అనాధలకు స్వెట్టర్లు, బకెట్లు, ఒక పూట బోజనాలు అందజేత

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా వర్జిన్ మీడియా లిమిటెడ్ బృందం చెందా అయ్యప్ప పి. రాంబాబు ఆధ్వర్యంలో సుమారుగా 80 మంది పాడేరులోవున్న అనాధ ఆశ్రమంలో వున్న అనాధ పిల్లలకు స్వెటర్స్, స్నానాలకు బకెట్స్, మగ్గులు పంపిణీ చేశారు. దీనితో పాటు ఒక పూట బోజనాలు కూడా అందజేసారు.ఈ సందర్భంగా వర్జిన్ మీడియా లిమిటెడ్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ సేవలో భాగంగానే పాడేరు మండల కేంద్రంలో ఉన్న అనాధ ఆశ్రమంలో వున్న అనాధ పిల్లలు ఇవ్వడమైనదని, గతంలో హుకుంపేట మండలం సన్యాసమ్మా పాలెం గ్రామంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ కూడా చేశామని అన్నారు. మా బృందం సభ్యులు కలిసి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు, మా సంస్థ అల్లూరి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనాధ పిల్లలకు స్వెటర్స్, బకెట్స్, మగ్గులు పంపిణీ చేయడంలో సంతృప్తి ఉందని అన్నారు. మా బృంద సభ్యులు సమిష్టి కృషి తో చేస్తున్నామన్నారు. కాగా చుట్టుపక్క ప్రజలు వర్జిన్ మీడియా లిమిటెడ్ బృందానికి పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వర్జిన్ మీడియా లిమిటెడ్ బృంద సభ్యులు చిన్నయ పడాల్, సునీత, శివ తో పాటు మిగతా సభ్యులు పాల్గొన్నారు.

1/70 చట్టంపై స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలు సమంజసం కాదు

ఆదివాసి జేఏసీ నాయకులు

విశాలాంధ్ర-కొయ్యూరు : రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆదివాసి జేఏసీ నాయకులు అన్నారు. గురువారం రాజేంద్రపాలెం గిరిజన భవన్లో ఆదివాసీ జేఏసీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అశోక్ లాల్, పాపారావు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని సడలింపు చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడడం చూస్తుంటే గిరిజనేతరులకు మేలు చేయాలన్న సదుద్దేశంతోనే ఈ సడలింపు వ్యాఖ్యలు చేశారని వారు అన్నారు. టూరిజం పేరుతో ఆదివాసీలకు ఒరిగేది ఏమీ ఉండదని ప్రధానంగా ఈ ప్రాంతంలో బాక్సైట్ ఖనిజ సంపద దోచుకోవడంకోసమే టూరిజం అభివృద్ధి అసలు ఉద్దేశం అని వారన్నారు బాక్సైట్ తవ్వకాల వల్ల ఈ ప్రాంతంలో ఆదివాసీల జీవితాలు నాశనం అయినా పర్వాలేదు కానీ ప్రభుత్వ ఆదేశాలు నెరవేర్చాలంటే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఏజెన్సీ ప్రాంతాల వైపు చూడద్దంటూ వారు తెలిపారు. గిరిజన ప్రాంత గిరిజనులుగా ఉద్యమాలు తమకు కొత్తేమీ కాదని స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారితో పోరాడే తత్వం ఈ దేశానికి నేర్పింది ఆదివాసి బిడ్డలే అని అన్నారు మా సహనాన్ని చేతకానితనంగా చూడొద్దంటూ జేఏసీ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు పాపారావు ఎస్ సూరిబాబు పాడిలోవరాజు ఉల్లి సూరిబాబు నర్సీ కృష్ణ కొర్రు బాబురావు భూమయ్య సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు

జీపు జాతాను జయప్రదం చేసిన ప్రజలకు విప్లవ అభినందనలు

విశాలాంధ్ర-వి. ఆర్.పురం : పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మండలంలోని అనేక ప్రజా ఉద్యమ పోరాటాలు చేసినటువంటి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. సిపిఎం పార్టీ 27 వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వాసితుల సమస్యలు చర్చించి భవిష్యత్తు ఉద్యమ రూపకల్పన చేయడానికి చింతూరులో ప్రారంభమైన నిర్వాసితుల పతాక యాత్రను మండలంలో జయప్రదం చేసిన ప్రజలందరికీ విప్లవ అభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 నుంచి నిర్వాసితుల సమస్యల పైన సిపిఎం పార్టీ ఎనలేని పోరాటాల నిర్వహించిందని,పోలీస్ కేసులు, జైళ్ళు సైతం ఎదుర్కొంటూ నిర్వాసితుల పక్షాన ఉద్యమాలు నడిపిందని ఆనాటి నుంచి నేటి వరకు నిర్వాసితులను ఈ పాలక ప్రభుత్వాలు అన్యాయం చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఏదైతే నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాటాల నిర్వహించిన అమరవీరుల స్ఫూర్తితో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తప్పకుండా ఉద్యమించి తీరుతామని,యాత్రను జయప్రదం చేసిన పార్టీ కార్యకర్తలకు మండల ప్రజానీకానికి విప్లవ అభినందనలు తెలియజేస్తూ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.